



పాతసినిమాలకు సంబంధించిన విశేషాలు... నటీనటుల గురించి, సినిమాల గురించి, సాంకేతిక నిపుణుల గురించి... వగైరా...వగైరా. ప్రతినెలా ఓసారి అలనాటి సినీరంగంలోకి తొంగిచూద్దాం

# నా తొలిరోజుల ముచ్చట్లు
## - యమ్.సత్యం

(విజయచిత్ర 1970 జూన్ సంచికనుంచి పునర్ముద్రణ)



నా తొలి రోజుల ముచ్చట్లు
- యమ్.సత్యం

రెండోఫారంతో మనం చదువుకు 'మంగళం' పాడేశాం. అప్పుడేం చెయ్యాలి?—అంతకు ముందే నాకు 'ఫిలింముక్కలు' తో పరిచయం వుంది. అప్పుడు మూకీ చిత్రాలు బాగా ఆడుతూ

గారూ నేను వెళ్ళనా'' అన్నాను. వెంటనే ఆయన అనుమతిచ్చేశారు. కెమెరా భుజాన వేసుకుని కొత్తపేట పరిగెత్తి ఆ మృతదేహానికి ఫోటో తీసేశాను. అనే మొట్టమొదటిసారిగా మనం ఫోటో తియ్యడం! మృతదేహానికి ఫోటో తియ్యడంతో ఆరంభమైంది—నా స్టిల్ కెమెరామాన్ జీవితం....అయితే.— మామూలుగా ఎవరికైనా ఫోటో తీద్దామంటే మాత్రం నాకు అవకాశం రావడం లేదు. మృతదేహాలకు ఫోటో తియ్యా

టోయిన విషయానికి మీకు సాక్ష్యం కావాలంటే విజయవాడ మారుతీ టాకీస్ మేనేజర్‌గారిని అడగండి! ఆయన అప్పుడు అక్కడే వుండి, పాపం నన్ను విడిపించారు.

నేను మద్రాసు రావడం 1939 లో. లోపల్లోపల సినిమాల్లో వేషాలు వేస్తే ఎలా వుంటుందా—అని వుండేది. అంతకు ముందు మనకి నాటకానుభవం కూడా వుందిగా మరీ! బెజవాడ ఫోటో స్టూడియోలో పని చెయ్యడానికి ముందు నాటకాలో

రెండో ఫారంతో మనం చదువుకు 'మంగళం' పాడేశాం. అప్పుడేం చెయ్యాలి ? అంతకు ముందే నాకు 'ఫిలింముక్కలు' తో పరిచయం వుంది. అప్పుడు మూకీ చిత్రాలు బాగా ఆడుతూవుండేవి. ఆ థియేటర్ దగ్గరికి ఉదయమే లేచి వెళ్తే కత్తిరించి పారేసిన చిన్న ఫిలిం ముక్కలు దొరికేవి. అవి సేకరించి చిన్న సైజు బైస్కోపు డబ్బాలో పెట్టి ఎండలో అద్దం పెట్టిదాని ద్వారా బొమ్మను గోడమీద ప్రొజెక్టు చెసే వాడిని. అది కేవలం నేను చూసుకోడానికే కాదు బయటి వాళ్ళు కూడా చూడొచ్చు. టిక్కెట్టు వెల ఒక బలపము. ఆ విధంగా బలపాలు సంపాయిస్తూ 'థియేటర్ ఓనర్' లా దర్జాగా తిరిగాను సెకెండుఫారానికి ముందు. అప్పటికి మా ఇంట ఆర్థిక

ఇబ్బందులు 'క్లైమాక్స్' కొచ్చాయి. చదవడానికి స్తోమత చాల లేదు. దాంతో చదువు మానిపించేసి, ఎక్కడో దగ్గర ఉద్యోగంలో పారేద్దామని మా వాళ్ళు బెజవాడలో ఒక ఫోటో స్టూడియోలో పడేశారు. అక్కడ పని చెయ్యడం ఆరంభించాను ఆ పనీ ఈ పనీ చూస్తూ చేస్తూ నేర్చుకుంటూ కాలం గడుపుకుంటూ వచ్చాను. కొన్నాళ్ళకు బొమ్మ తియ్యడం కూడా తెలిసింది. ఐతే తీసే అవకాశం మాత్రం దొరకలేదు.

ఒకసారి ఎవరో మా స్టూడియోకి వచ్చి వాళ్ళ తాలూకు వాళ్ళెవరో చనిపోయారనీ, ఆ వ్యక్తి దేహానికి ఫోటో తియాలనీ మా గురువుగారిని అంటే ఫోటోస్టూడియో యజమాని గారయిన బసవయ్య చౌదరి గారిని రమ్మన్నారు. ఆయన గుండె గతుక్కుమంది. మృతదేహానికి ఫోటోలు తియ్యడమంటే ఆయనకు భయంట !.. "అబ్బెబ్బె.. నేను.." అని నసిగారు. విషయం నాకు అర్థమైంది. "గురువు గారూ నేను వెళ్ళనా?" అన్నాను. వెంటనే ఆయన అనుమతిచ్చేశారు. కెమెరా భుజాన వేసుకుని కొత్తపేట పరిగెత్తి ఆ మృతదేహానికి ఫోటో తీసేశాను. అదే మొట్టమొదటిసారిగా మనం ఫోటో తియ్యడం ! మృతదేహానికి ఫోటో తియ్యడంతో ఆరంభమైంది. నా స్టిల్ కెమేరామాన్ జీవితం.. అయితే మాములుగా ఎవరికైనా ఫోటో తీద్దామంటే మాత్రం నాకు అవకాశం రావడం లేదు. మృతదేహాలకు ఫోటో తియాలంటేనే నాకు ఛాన్సు ! అంచేత నేను ఆ ఛాన్సులు ఏవైనా వస్తాయేమోనని ఎదురు చూస్తూ కూచునే వాడిని!

ఒక సారి ఎవరింట్లోనో రోదన వినిపించింది. 'అమ్మయ్య ఛాన్సు' అనుకుని ఆగి, విషయం ఏమిటని అడిగితే ఆ ఇంటి యజమాని పోయారని చెప్పారు. 'పాపం' అని జాలి చూపించి "ఆయన కేదయినా ఫోటో అవసరం వుంటుందా? వుంటే చెప్పండి. టూ మినిట్స్ లో కెమేరాతో హాజరవుతాను" అన్నాను చురుగ్గా. "మనిషి చచ్చి మేం ఏడుస్తూ వుంటే__ ఫోటో అంటావేమిటి ఫో ఫో" అని గసిరి తరిమేశారు నన్ను. పోయింది ఛాన్సు.. అలా నేను ట్రై చేసినా కొన్ని పోతూ వుండేవి.

ఒకసారి అలాటి అవకాశం కలిగింది. తీశాను. అప్పుడు నెగటివ్ ఫిల్ము కాదు. గాజు ప్లేట్లు, ఆ ప్లేటు ఆరబెడదామని ఎండలో పెడితే, 'ఠాప్' మని పగిలి ముక్కలైపోయింది ! ఏం చెయ్యాలి... ఇంకోటి తీద్దామంటే ఆ మహానుభావుడు దహనమైపోయాడే ! ఆ.. మర్నాడు వాళ్ళు బొమ్మ కోసం వచ్చారు. మొహం తేలేసి, విషయం చెప్పాను. దాంతో వాళ్ళు మండిపడ్డారు. "ఆ మనిషికి ఫోటోలేదని ఆ బొమ్మయినా వుంటుందనే గదా ఫోటో తీయించాం. అదీ లేకుండా చేస్తావా.. దరిద్రుడా.." అని వాళ్ళు నన్ను పట్టుకు తన్నబోయారు. నేను లబోదిబోమన్నాను. పారిపోయాను. ఆ దెబ్బతోనే మద్రాసు రైలెక్కి మద్రాసు వచ్చేశాను. వాళ్ళు చావగొట్టబోయిన విషయానికి మీకు సాక్ష్యం కావాలంటే విజయవాడ మారుతీ టాకీస్ బెనర్జీ గారిని అడగండి! ఆయన అప్పుడు అక్కడే వుండి, పాపం నన్ను విడిపించారు.

నేను మద్రాసు రావడం 1939 లో, లోపల్లోపల సినిమాల్లో వేషాలు వేస్తే ఎలా వుంటుందా అని వుండేది. అంతకు ముందు మనకి నాటకానుభవం కూడా వుందిగా మరీ! బెజవాడ ఫోటో స్టూడియోలో పని చెయ్యడానికి ముందు

నాటకాల్లో వేషాలు వేశాను. ఒకసారి అకిరిపల్లి తిరునాళ్ళలో మా నాటకం 'సీతారామకళ్యాణం'. అందులో నేను సీతని! నాటకం ఐన తర్వాత, లెక్కలు చూసుకుంటే మా కంపెనీ యజమానికి పదిహేను రూపాయలు నష్టం వచ్చింది ! దాంతో నాటకం సామాన్లన్నీ ఆ వూళ్ళోనే అమ్మేసి 'గోవిందో' అని కంపెనీని దివాలా తీయించాడు! చెప్పొచ్చేదేమిటంటే సినిమాల్లో వేషాలు వెయ్యడానికి నాకు ఎలాంటి అభ్యంతరమూ లేదని.

కీ.శే.యస్.వి.యస్.రామారావుగారి ద్వారా, కీ.శే.గూడవల్లి రామబ్రహ్మం గారి పరిచయం ఏర్పడింది. అప్పుడు రామబ్రహ్మం గారు 'ఇల్లాలు' తీస్తున్నారు. నన్ను చూసి "కుర్రాడు పనికొచ్చేట్టే వున్నాడు. ఉషారుగా వున్నాడు" అన్నారు. ఆ మాటతోనే ఆయన ఉద్యోగం ఇచ్చినంత ఆనందం కలిగింది నాకు. నేను అప్పుడు ఆఫీసుబాయ్ గానూ, స్టిల్స్ అసిస్టెంటు గానూ ఆ కంపెనీలో జేరాను. మన సినిమారంగ ప్రవేశం అలా జరిగింది. అయితే, ఆఫీసుబాయ్ అంటే అందరికీ కాదు _ ఓన్లీ టు రామబ్రహ్మం గారికి. ఆయన 'పర్సనల్ బాయ్' ని ! 'ఇల్లాలు' సినిమా, మోషన్ పిక్చర్స్ ప్రొడ్యూసర్స్ కంబైన్ లిమిటెడ్ అన్న స్టూడియోలో తయారయింది. రామబ్రహ్మం గారే దానికి మేనేజింగ్ డైరెక్టరు. అదే తార్వాత జెమినీ స్టూడియోగా మారింది !

నేను రామబ్రహ్మం గారింట్లోనే భోజనం చేసే వాడిని. అందరికీ కాంటీన్ వుండేది. నేను మాత్రం ఎప్పుడూ అక్కడ తినలేదు. ఒకసారి ఏం జరిగిందంటే 'కాంటీన్' లో వున్న సలహాల పుస్తకంలో 'అప్పడాలు తక్కువ అవుతున్నాయి' 'నెయ్యి వెరీ బాడ్' అని రాశాను నేను ఏదో గొప్పగా కాంటీన్ బాగుపడుతుందన్న నమ్మకంతో. దాంతో రామబ్రహ్మంగారు నన్ను ముక్క చీవాట్లు పెట్టారు. ఎందువల్ల ? నేను ఆయన ఇంట్లో భోజనం చేస్తున్నానుగా కాంటీన్ సంగతి నాకేం తెలుసు ? నేను అలా అబద్ధం రాసినందుకు నాకు వారం రోజులు తిండి పెట్టలేదు. అదే శిక్ష ! అమ్మో ఆయన ముక్కోపి !

42 లో యుద్ధభయం వచ్చింది. అందరూ మద్రాసు ఖాళీ చేసి వెళ్ళిపోతున్నారు. రామబ్రహ్మం గారు కూడా వెళ్ళిపోయారు. వెళ్ళి పోతూ నాగయ్య గారికి ఒక ఉత్తరం రాసి నాకు ఇచ్చారు. ఆ ఉత్తరమే ఇవాళ నేను ఈ మాత్రం వాడిని కావడానికి కారణమైంది ! ఆ ఉత్తరం చూసి, నాగయ్య గారు నన్ను స్టిల్ కెమేరా మేన్ గా వేసుకున్నారు. జీతం నలభై రూపాయలు; చిత్రం 'భాగ్యలక్ష్మి', స్టిల్ కెమేరా మాన్ గా నా జీవితం ఆరంభమైంది ఆ చిత్రం తోనే. అయితే అంతకు ముందు 'ఇల్లాలు' లో కూడా అప్పుడప్పుడు బొమ్మలు తీశాను. సినిమాల్లో ముందుగా నేను బొమ్మ తియ్యడం కాంచనమాలకి. అయితే, నేను బొమ్మ తీస్తానంటే ముందు ఆవిడ ఒప్పుకోలేదు పనికి రాడు పొమ్మంది. కాని, బలవంతం మీద తీశాను. బొమ్మ చూసిన తర్వాత పనికొస్తాడు పొమ్మంది. 'భాగ్యలక్ష్మి' చిత్రానికి దర్శకుడు పి.పుల్లయ్య గారు. పి.పుల్లయ్యగారంటే 'పినతండ్రి పుల్లయ్య గారు' అన్న భావం కలిగింది. ఆ కంపెనీలో పని చెయ్యడం ద్వారా నాకు పుల్లయ్యగారితో పరిచయం కలిగింది. విశేషం ఏమిటంటే.. ఈయన కూడా ముక్కోపే!

అంతకు ముందు నేను 'అపవాదు' లో ఒక వేషం వేశాను. అది రెండు రోజుల వేషం. ఒక పాటలో నాది ఒక షాటు. పాట వింటూ నేను తాళం వెయ్యాలి. వేశాను. తీరా షూటింగ్ అయిన తర్వాత, ఎడిటింగ్ లో చూసుకుంటే నా తాళానికీ, ఆ పాటకీ పొత్తు కుదరలేదు. రామ బ్రహ్మం గారు చాలా శ్రమపడ్డారు కుదర్చడానికి. కుదిరితేనా ?.. ఆ టైంలో నేను అక్కడ కనిపించే సరికి సహజ భాషాగాంభీర్యంతో తిట్టని తిట్లు తిట్టకుండా చెడామడా తిట్టారు. ఆ దెబ్బతో పారిపోయి – యన్.యస్.కృష్ణన్ ఇంట జేరాను. మూడు రోజులు అక్కడే దాక్కుని భోజనాలూ అవీ చేశాను. నాలుగో రోజున నెమ్మదిగా బయటికొచ్చి ఆఫీసులో దూరాను. "వీడెక్కడ్రా వీడు సత్యం ? కనిపించడం లేదూ" అంటున్నారు రామబ్రహ్మం గారు ఎవరితోనో. అదే సమయం అని నారదుడిలా ఠపీమని ప్రవేశించి "సార్" అన్నాను. నేను మూడు రోజులు కనిపించక పోయేసరికి, ఆయన అదోలా ఐపోయినట్టుగా నాకు ఆయన ముఖంలో తెలిసింది.

ఒకసారి ఒక అబ్బాయి కనిపించాడు వున్నట్టుంది. "ఒరే నువ్వేమిట్రా ఇలా వచ్చావ్?" అన్నాను. ఏదో మద్రాసంతా నాదే ఐనట్టు. "సినిమాల్లో యాక్ట్ చెయ్యడానికిరా. అప్పుడే మనం బుక్ అయ్యాం" అన్నాడు ఆ అబ్బాయి. ఆ అబ్బాయి అక్కినేని నాగేశ్వరరావు. 'సీతా రామ జననం' లో నటించడానికి వచ్చాడు. నాగేశ్వరరావుకూ నాకూ దగ్గర బంధుత్వం వుంది. అంచేత, నేను ఆ క్షణం నుంచీ నాగేశ్వరరావు ఇంట్లోనే చేరాను ఇంకెందుకూ సెపెరేట్ గా అని. (అద్దె కలిసొస్తుందిగా) ఆ ఇల్లు ఎల్డామ్స్ రోడ్డులో వుండేది. ఇద్దరికీ రెండు సైకిళ్ళు వుండేవి. ఆ సైకిళ్ళ మీద ఇద్దరం మద్రాసు రోడ్ల మీద కులాసాగా తిరుగుతూ వుండేవాళ్ళం. ఇద్దరం కలిసి సినిమాలకు వెళ్ళే వాళ్ళం ఆ సైకిళ్ళమీద. తమాషా ఏమిటంటే ఎవరి టిక్కెట్టు వాళ్ళే కొనుక్కోవాలి. అంచేత ఇద్దరి దగ్గరా తలా రూపాయీ వుందని ఖరారు చేసుకున్న తర్వాతనే సినిమాకు బయల్దేరేవాళ్ళమన్నమాట.

'సీతా రామ జననం' చిత్రానికి స్టిల్ ఫోటోగ్రాఫర్ ను నేనే. ఆ చిత్రం తీసిన కీ.శే.ఘంటసాల బలరామయ్య గారు తమాషా ఐన మనిషి. నాకు అక్కడ ఉద్యోగం ఇచ్చేముందు 'రిమ్ లెస్ కళ్ళజోడు పెట్టుకుంటే వెంటనే ఇస్తాను' అన్నారు. ఆ కంపెనీలో అందరికీ రిమ్ లెస్ కళ్ళజోళ్ళే వుండేవి. చత్వారం వున్నా లేకపోయినా, అందరూ కళ్ళజోళ్ళు వాడేవారు. నాగేశ్వరరావు, అంజలిదేవి, కెమెరామేన్ శ్రీధర్, టి.వి.యస్.(ప్రతిభా)శాస్త్రి, మేకప్ గోపాలరావు, ఆదినారాయణరావు, కస్తూరి శివరావు, యస్.వి.యస్.రామారావు, బలరామయ్య గార్లందరికీ రిమ్ లెస్ కళ్ళజోళ్ళే. 'సరే' అని నేనూ ఒకటి కొన్నాను. ఉద్యోగంలో జేరాను. అప్పుడు నేను, సరదాకి కళ్ళజోడు పెట్టుకున్నా తర్వాత నిజంగానే పెట్టుకోవాల్సి వచ్చింది. ఆ 'రిమ్ లెస్' అలవాటే, ఇప్పటికీ వుంది. ప్రతిభా కంపెనీలో అందరమూ చాలా కలుపుగోలుతనంగా, సరదాగా వుండేవాళ్ళం. నటీనటులూ, తక్కిన టెక్నీషియన్లూ, దర్శక నిర్మాతా అంతా ఒకటే. జీతాలు. డబ్బు తీసుకోవడంలో అధికృత వుంటే వుండొచ్చు గాని పని చేస్తున్నప్పుడూ హోదాలోనూ అందరూ ఒకటే. చాలా సరదాగా, హాయిగా, ఆడుతూ పాడుతూ వెళ్ళిపోయేది జీవితం. నాకు అసలు ఎందులోనూ 'సీరియస్ నెస్' లేదు. అందరితోనూ ఆడుకునే వాడిని. నేనంటే అందరూ

లైక్ చేసేవారు. నా దగ్గిర దాపరికం ఏం వుండేది కాదు. అందరితోనూ ఒక్కలాగే 'ఫ్రీ' గా మాట్లాడే వాడిని. ఇవాళ్టికీ నాకు అదే అలవాటు. అయితే, ఇవ్వాళ పరిస్థితులు అలా లేవు. చాలా మారిపోయాయి. ఆ కలుపుగోలుతనమూ, ఆ సరదా ఇప్పుడు కనిపించడం లేదు. సరే అది వేరె విషయం లెండి. ఇప్పుడు అది అప్రస్తుతం.

నాగేశ్వరరావు దగ్గర కోట్లు వుండేవి. (డబ్బు కాదండోయ్_తొడుక్కునే కోట్లు) నాకూ కోటు వేసుకోవాలని సరదాగా వుండేది. ఓ కోటు వేసుకొని ఆ విధంగానైనా కోటీశ్వరుడినని అనిపించుకుందామని ఆశ. ఒకనాడు "ఒరే నీ కోటు ఓసారి అప్పు ఇస్తావా ?" అని అడిగాను నాగేశ్వరరావుని. 'ఎందుకేం?' అన్నాడు. 'సరదాగా వేసుకుందామని' అన్నాను. 'తీసుకో' అని ఇచ్చేశాడు. ఐతే 'అప్పు'గా కాదు నిజంగానే ఇచ్చేశాడు. ఆ కోటు వేసుకుని, అరగంటసేపు అద్దంలో చూసుకుని. ఆ కోటుతో ఒక ఫోటో తీయించుకున్నాను. ఆ ఫోటోయే ఈ వ్యాసంలో కోటుతో కనిపించే నా ఫోటో. నాగేశ్వరరావు అన్న గారు కీ.శే.సూర్యనారాయణ గారూ, నేనూ, నాగేశ్వరరావూ ఒకనాడు మా గదిలో పేకాట ఆడాం. నాది ముప్పావలా పోయింది. ఆ దెబ్బతో ఆనాటి నుంచీ ఈనాటిదాకా మళ్ళీ పేక ముట్టుకుంటే ఒట్టు !

వాహినీ వారి 'భక్తపోతన' సినిమాకు కొన్నాళ్ళు స్టిల్ ఫోటోగ్రాఫర్ గా పని చేశాను. నాకు ముందు ఒకాయన వుండేవాడు. నేను తీసిన స్టిల్స్ బాగున్నాయని, బి.యన్.రెడ్డి గారు మెచ్చుకున్నారు. నాకు ఇస్తానన్న డబ్బు కాక, స్టిల్ కు అణా చొప్పున, కొంత 'బోనస్' ఇచ్చారు. ఆ విధంగా నాకు ఇరవై రెండు రూపాయల పైచిలుకు అధికంగా ముట్టింది. నాకు పరమానందమైంది. ఆ ఘట్టం నేను మరచిపోలేను.

రామబ్రహ్మంగారు 'మాయలోకం' మొదలెట్టారు. అప్పుడు మనం స్టిల్స్ మాత్రమే కాకుండా, ప్రొడక్షన్ మేనేజర్ గిరీ కూడా వెలగబెట్టాం. ఎలా చెయ్యాలో, ఏం చెయ్యాలో తెలియకపోయినా, ఏదో చేసుకుంటూ పోయేవాడిని. ఒకనాడు సి.యస్.ఆర్. గారు బ్లేడు తెమ్మన్నారు. అప్పుడు బ్లేడులకీ, పెట్రోలకీ గొప్ప గిరాకీ వుండేది. బ్లేడు వెల ముక్కానీ! బ్లేడ్ టు సి.యస్.ఆర్' అని ఘనంగా ఇంగ్లీషులో అకౌంటు రాయించి. రామబ్రహ్మం గారి ముందు పెట్టాను. పొరపాటు ఏం జరిగిందంటే ఈ 'బ్లేడ్ టు సి.యస్.ఆర్.' అన్నమాట రెండు చోట్ల పడింది. అది పట్టుకున్నారు రామబ్రహ్మం గారు. "బ్లేడు నువ్వు వాడుకున్నావా ? లేక ముక్కానీ వాడుకున్నావా? ప్రొడక్షన్ మేనేజర్ అంటే ఎంతో ఖచ్చితంగా వుండాలి. నువ్వు రెండు చోట్ల అకౌంటు రాసి నన్ను మోసం చేశావు. ఈ ఉద్యోగం నుంచి నువ్వు డిస్మిస్!" అని ఆ ఉద్యోగం లాగేశారు. సరె ఏం చేస్తాం! దానివల్ల నా స్టిల్స్ ఉద్యోగం కూడా పోలేదు. కొంతలో కొంత నయం అని తృప్తి పడ్డాను.

'మాయలోకం' స్టిల్స్ పని చూసుకుంటూ డార్క్ రూమ్ లొ వుంటే ఓ కుర్రాడు నెమ్మదిగా లోపలికి ప్రవేశించాడు. ఆ గదిలో టేబిల్ ఫాన్ తిరుగుతూ వుండేది. అది సరిగ్గా కదలకుండా వుండాలని నేను ఒక మేకు కొట్టి దాన్ని నిలబెట్టాను. ఆ కుర్రాడు ఆత్రుత కొద్దీ, చూసుకోకుండా ఆ మేకు మీద పడ్డాడు. పడీ పడడంతోనే 'కంయ్'మన్నాడు. నేను చూచేసరికి,

ఒకటే రక్తం ! నాకు ఒళ్ళు కంపరమెత్తి పోయింది. "ఎందుకిలా వచ్చావయ్యా స్వామీ?" అని గట్టిగా నెమ్మదిగా కేక వేశాను.

"నా స్టిల్ నిన్న తీశారు. అది చూసుకోవచ్చును గదా అని" అన్నాడు ఆ అబ్బాయి ఏడుస్తూ.

"స్టిల్లూ లేదు ఏం లేదు. నువ్వు వచ్చినవాడివి సరిగ్గా రాక, నా కొంప ముంచావు ఈ రక్తం రామబ్రహ్మం గారు చూశారంటే నా రక్తం తాగుతారు! నా కొంప ముంచావుగదయ్యా" అని. ఆ విషయం ఆయనకి చెప్పొద్దని, రక్తం కడిగి కట్టుకట్టాను. ఆ తర్వాత, రామబ్రహ్మం గారు 'ఆ దెబ్బేమిటీ?' అని ఆ అబ్బాయిని అడిగితే, ఎక్కడో పడ్డానని అబద్ధం ఆడాడు _ లేకపోతే నేను అతని స్టిల్ చూపించనన్న భయంతో. ఇంతకూ ఆ అబ్బాయి ఎవరో తెలుసా? పద్మనాభం.

మా వూరి నుంచి ముగ్గురు నలుగురు మిత్రులు మద్రాసు వచ్చారు. వచ్చారు కాబట్టి షూటింగ్ చూడాలన్నారు. 'వో యస్' అన్నాను నేను ఫోజుకొట్టి, అంతా నాదే ఐనట్టుగా. అయితే అంతలోనే భయం వేసింది. ఎంచేతంటే రామబ్రహ్మం గారు సెట్లో చెడామడా తిడుతూనే వుంటారు. వాళ్ళ ముందు కూడా నన్ను తిడితే, నా పరువు, మర్యాద, ఫోజూ ఏమయిపోతాయి? అంచేత, ఆ ఒక్కరోజుకీ ఆయన నన్ను కేకలు వెయ్యకుండా వుంటే బాగుండును అనుకున్నాను. ఐతే ఆ విషయం ఆయనతో చెప్పడం ఎలా ? ... ఎదురుగా నిలబడి ఆ మాట ఆయనతో అనడమే ! ఇంకెమన్నా వుందా !.. సరే, అలా కాదని ఒక ఉత్తరం రాశాను !

శ్రీ శ్రీ గూడవల్లి రామబ్రహ్మం గారి పాదపద్మములకు _

ఘనమైన అయ్యా ! నా మిత్రులు నల్గురు మా యూరి నుంచి యొచ్చియున్నారు. వారు షూటింగ్ చూచుటకు వచ్చెదరు. వారి ముందు మాత్రము దయచేసి నన్ను తిట్టవద్దని ప్రార్థించుచున్నాను. చిత్తగించవలెను.

ఇట్లు

యమ్.సత్యం

స్టిల్ ఫోటో గ్రాఫరు

ఆ ఉత్తరం ఆయనకు పంపేసి, ఇంక బాధలేదని దర్జాగా నా మిత్రులతో సెట్లోకి వెళ్ళాను. నన్ను చూడడంతోనే ఆయన, "ఏంరా! నీ ఫ్రెండ్స్ వస్తారా వాళ్ళ ముందు నేను నిన్ను తిట్ట కూడదా ? అలా అని నాకు ఉత్తరం రాసి పంపుతావా ?" అంటూ, నా మిత్రుల ముందే మరీ మరీ తిట్టారు. ఈ విషయం రాయకపోయినా బాగుండేది. కొంతలో కొంత మామూలు తిట్లతో పోయేవి. రాసినందువల్ల కోరి మరింత ముప్పు తెచ్చుకున్నాను. తర్వాత నా మిత్రుల ముందు మొహం ఎత్తితే ఒట్టు!

మా పినతల్లి గారు నాకు పెళ్ళి చెయ్యాలని పిల్లని చూసి వచ్చింది. ఆవిడ వెయ్యి అబద్ధాలు ఆడి ఒక పెళ్ళి చేసేది. ఆ పిల్లను ఆవిడ చూసి వచ్చింది నన్ను ఒప్పుకోమంది. పిల్ల ఊర్వశిలా వుంటుందని ఆమె అబద్ధమాడింది. అది ఆబద్దమని

నాకెలా తెలిసిందంటే చాటున ఆవిడ "ఆ పిల్ల అందమైనది కాదు" అని అంటూ వుంటే విన్నాను ! దాంతో నేను "పెళ్ళి చేసుకోను" అని ఖచ్చితంగా చెప్పేశాను. కాని అందరూ పట్టు పట్టటం వల్ల ఒప్పుకోక తప్పింది కాదు. నిజానికి నేను పిల్లని చూడనేలేదు. ఐనా ఓ కండిషన్ మీద పెళ్ళికి ఒప్పుకున్నాను, ఏమిటంటే "నాకు 50 రూపాయలు ఇవ్వాలి. ఇస్తే చేసుకుంటాను" అన్నాను. సరే అన్నారు. ఎందుకంటే ఆ యాభై రూపాయలూ పెట్టి పెళ్ళిలో ఒక నాటకం వేయించాలని. మరి మనం నాటక కళోద్ధారకులం గదా!.. బెజవాడ నుంచి హీరోయిన్ వచ్చింది. ఆవిడకు 5 రూపాయలు కిరాయి; రైలు చార్జీలు రెండున్నరా. ఆ 50 లోనే కొంత మిగుల్చుకుని, 15 రూపాయలు పెట్టి ఒక సిల్కు చొక్కా కుట్టించుకున్నాను. పెళ్ళి కూతురును నేను పెళ్ళిలోనే చూడ్డం. నా కంటికి నిజంగా ఊర్వశిలా కనిపించింది. భేష్ అనుకున్నాను. నిజానికి పెళ్ళి చేసుకోవాలన్న అభిలాషకంటే నాటకం కోసంగా నేను పెళ్ళి చేసుకున్నానన్నమాట ఈ పాటికి అర్థమై వుంటుందనుకుంటాను. ఇప్పుడు నాకు 49 ఏళ్ళు. నా పెళ్ళి నా 22 వ ఏట జరిగింది. ఇప్పుడు నా భార్య 'మామూలు భార్య' ఐపోయింది ! ఏమైతేనేం నాకంటె అందగత్తె! అదే చాలు!

యన్.టి.రామారావు గారు 1947 లో పరిచయం అయ్యారు. ప్రసాద్ గారు 'శ్రీమతి' అనే చిత్రం ప్రారంభించాలనుకుని, రామారావు గారిని పిలిపించారు. అప్పుడు నేను రామారావు గారికి మేకప్ స్టిల్స్ తీశాను. కారణాంతరాలవల్ల ఆ చిత్ర నిర్మాణం జరగలేదు. మీర్జాపురం రాజా వారు 'కీలు గుర్రం' తీస్తున్నారు. నేను 'మనదేశం' 'పల్లెటూరి పిల్ల' చిత్రాలకు కూడా స్టిల్ ఫోటో గ్రాఫర్ గా పని చేస్తూ వుండే వాడిని. రాజావారు 'త్రీకాసిల్స్' సిగరెట్లు కాల్చేవారు. ఆయన టిన్ను అక్కడ పెట్టి, అలా వెళ్తే అందులోంచి సిగరెట్టు తీసి కాల్చేసేవాడిని. ఆయన చూస్తుండగా తీస్తే "ఈ సిగరెట్టు కాలుస్తూ వుంటే, స్వర్గంలో వున్నట్టువుంటుంది సార్" అనే వాడిని సరదాగా నవ్వుతూ. నా బాధ పడలేక ఆయన సిగరెట్లు కాల్చడం మానేస్తానన్నారు కూడా! ఇవన్నీ అప్పటి ముచ్చట్లు. అప్పటి సినిమా పరిశ్రమలో అంతా అలా సరదాగా వుండేది. ఆ చనువూ, సరదా ఇప్పుడు పరిశ్రమలో తగ్గిపోయాయి. ఆ రోజులు 'మళ్ళీ వస్తాయా ?' అన్నది సందేహమే !

★★★

COMMENTS